పరేషన్ ప్రారంభం!

- రేషన్ దుకాణాలు పునఃప్రారంభం
- మొదటిరోజే సర్వర్ మొరాయించి లబ్ధిదారుల అవస్థలు
- సక్రమంగా లేని తూకాలు
- నరసరావుపేట 12వ వార్డు ప్రజలకు 13వ వార్డు రేషన్ దుకాణంలో సరుకులు అందజేత
- కిలోమీటరు పైగా దూరంతో ఇబ్బందులు పడ్డ ప్రజలు



12వ వార్డు షాలెంనగర్ రేషన్‌షాపు 13వ వార్డులోని షాదీఖానాకు వెనుకవైపున నిర్వహిస్తున్న దృశ్యం

నరసరావుపేట: నియోజకవర్గంలోని పలు గ్రామా లు, పట్టణంలోని పలు వార్డులలో రేషన్ దుకాణాలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు ఆదివారం లబ్ధిదారులు స్వల్పంగా హాజర య్యారు. మొదటి రోజే సర్వర్ సరిగా పనిచేయక లబ్ధిదారులు ఇబ్బందులు పడ్డారు. మొదటి రోజు డీలర్లు తమ ఇష్టానుసారంగా పంపిణీ చేశారు. సక్రమంగా తూకం ఎక్కడా పట్టించుకో లేదు. పట్టణంలోని 12వ వార్డు షాలెంనగర్ వాసులకు మాత్రం రేషన్‌షాపు సుమారు కిలో మీటరు దూరంలో నిర్వహిస్తున్నారు. షాలెంన గర్ రైల్వేస్టేషన్ సమీపంలో ఉండగా దుకాణాన్ని ప్రకాష్‌నగర్ 13వ వార్డు షాదీ ఖానాకు వెనుకవై పున ఉన్న ఓ కాంప్లెక్స్‌లోని నిర్వహిస్తున్నారు. గతంలో రేషన్‌షాపులు ఎక్కడ ఉన్నా సరుకులు ఎండీయూ వాహనాల ద్వారా లబ్ధిదారుల ఇళ్లవ ద్దకే వచ్చి సరఫరా చేసేవారు. ఇప్పుడు లబ్ధిదా రులే స్వయంగా షాపులకు వచ్చి తీసుకెళ్లాల్సిన దుస్థితిని ప్రభుత్వం కల్పించింది. దీంతో షాలెం నగర్ వాసులు సుమారు కి.మీ దూరం వచ్చి తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనిపై డీల ర్లను ప్రశ్నించగా తాము వచ్చేనెల నుంచి దుకా ణాన్ని షాలెంనగర్‌లోనే నిర్వహిస్తామని, అక్కడ షాపు తీసుకున్నామని పేర్కొన్నారు. అదేవిధం గా తూకానికి సంబంధించి బియ్యం కాకుండా డబ్బాలు పెట్టి తూకం తూయడంపై లబ్ధిదా రులు విస్మయం వ్యక్తం చేశారు. కాగా, శాసనస భ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు నియోజకవర్గంలో పర్యటించి రేషన్ దుకాణాల ద్వారా రేషన్ పంపిణీని పునఃప్రారంభించారు.



13వ వార్డు రేషన్‌షాపులో డబ్బాపై డబ్బాపెట్టి 20 కేజీల తూకం వేస్తున్న దృశ్యం

గుర్తుకొస్తున్నాయి..!



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

శావల్యాపురం జెడ్పీలో 2002–23 బ్యాచ్ టెన్త్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

శావల్యాపురం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2002–03 సంవత్సరం పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్య క్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. తాము చదువుకున్న స్కూల్ పరిసరాలను కలియ తిరిగుతూ ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకు న్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిం చుకొని, నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకు న్నారు. అనంతరం ఉపాధ్యాయులు యర్రం హనుమంతరావు, సిహెచ్ చంద్రశేఖర్, కె.పద్మా శ్వరరావు, రాంబాబు, తదితరులను పూర్వ విద్యార్థులు పూలమాలలు దుశ్శాలువాలతో ఘ నంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చెరుకూరి బాలకృష్ణ, షేక్ హుస్సేన్, పద్మనాభుని రాజేష్, బోడిగిరి కోటేశ్వరరావు, చెన్నంశెట్టి సాంబశివరావు, చింతా సురేష్, కొండ పల్లి శ్రీను, పూర్ణి నాగరాజు, ముంద్రు సౌజన్య, చిలంకూరి నాగమణి, జక్కా నాగలక్ష్మి తది తరులు పాల్గొన్నారు.

బీపీ మండల్ ట్రస్ట్ ఆవిష్కరణ



నెహ్రూనగర్: బీసీల అభ్యున్నతికి సరైన వేదిక ఉండాలనే ఉద్దేశంతో బీపీ మండల్ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని బీపీ మండల సేన రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆలా వెంకటే శ్వర్లు తెలిపారు. ఆదివారం నల్లచెరువులోని ఓ ఫంక్షన్ హాల్‌లో మాజీ మంత్రి రఘువీరారెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్ జంగా కృష్ణమూర్తి, ఎన్టీ ఆర్ హెల్త్ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ డాక్టర్ శ్యాంప్రసాద్, ఏపీ టీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణలతో కలసి బీపీ మండల్ ట్రస్ట్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ బీసీల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా బీపీ మండల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి రాజధాని ప్రాంతంలో 40 సెంట్ల భూమిని ట్రస్ట్‌కు విరాళంగా ఇస్తామని ప్రక టించిన ఆలా వెంకటేశ్వర్లును ప్రత్యేకంగా అభి నందించారు.

స్కాలర్‌షిప్‌లు పంపిణీ

అనంతరం శ్రీ కృష్ణ యాదవ సేవా సమితి ఆధ్వర్యంలో 500 మంది విద్యార్థులకు స్కాల ర్‌షిప్‌ల పంపిణీ చేశారు. యాదవ విద్యార్థుల కెరీర్ గైడెన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ సీఈఓ బి.జ్యోతిబసు మాట్లాడుతూ విద్యార్థులు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు.

ఆయుర్వేదంపై జాతీయ సెమినార్

గుంటూరు మెడికల్: ఆయుర్వేద వైద్యులకు నేషనల్ లెవెల్ సెమినార్, శిక్షణ కార్యక్రమం స్నిగ్ధ ఆయుర్వేద వైద్యశాల పాత్తూరులో విశ్వాయుర్వేద పరిషత్ ఆంధ్రప్రదేశ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్నట్లు స్నిగ్ధ ఆయుర్వేద వైద్యశాల చైర్మన్, చీఫ్ ఫిజీషియన్ డాక్టర్ కేఎస్ఎన్ గోపాలన్ తెలిపారు. ఆదివారం స్థానిక సాలిపేటలోని స్నిగ్ధ ఆయుర్వేద వైద్యశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. డాక్టర్ గోపాలన్ మాట్లాడుతూ జూన్ రెండో తేదీ నుంచి 6 వరకు అనేక అంశాలపై వైద్యులకు, ఆయుర్వేద వైద్య విద్యార్థులకు శిక్షణ, హాండ్స్ ఆన్ ట్రైనింగ్ జరుగుతుందన్నారు. పంచకర్మ, ఆయుర్వేదిక్ సర్జరీ, గర్భచికిత్స, మర్మ చికిత్స, నాడి చికిత్స, బేసిక్ లైఫ్ సపోర్ట్ , ఆంటిజం, క్యాన్సర్ చికిత్స తదితర ఆయుర్వేద చికిత్సలపై శిక్షణ, హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ ఇస్తున్నట్లు వెల్లడించారు. జాతీయస్థా యిలో జరుగుతున్న సెమినార్‌కు దేశం నలు మూలల నుండి వైద్యులు వస్తున్నారని తెలిపారు. విలేకరుల సమావేశంలో స్నిగ్ధ ఆయుర్వేద వైద్య శాల సూపరింటెండెంట్ డాక్టర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ఐ అనంతలక్ష్మి మృతికి నివాళి



నగరంపాలెం: మహిళా పోలీస్‌స్టేషన్ (పీఎస్) ఏఎస్ఐ ఎల్.అనంతలక్ష్మి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శని వారం మృతిచెందారు. ఆమె మృతికి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, మహిళా పీఎస్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. జిల్లా పోలీస్ విభాగం నుంచి లక్ష రూపాయలను ఆదివారం ఏఎస్ఐ కుటుంబ సభ్యులకు మహిళా పీఎస్ సీఐలు కృష్ణయ్య, నారాయణ, జిల్లా ఇన్‌చార్జి వెల్ఫేర్ ఆర్ఐ సురేష్, పోలీస్ అసోసియేషన్ సభ్యులు అందించారు. పోలీస్ శాఖ గౌరవ వందనం, అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో రైటర్ యోహాను, జిల్లా పోలీస్ అసోసియేషన్ ఉపాధ్య క్షుడు మైలా సాంబశివరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బేబీ రాణి, సంయుక్త కార్యదర్శి లక్ష్మణ్, కోశాధికారి ఎండీ.హుస్సేన్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు కరిముల్లా పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చిలకలూరిపేటటౌన్: మండలంలోని రెండు గ్రామాల్లో సోమవారం విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ట్రాన్స్‌కో డీఈఈ ఆర్.అశోక్‌కుమార్ తెలిపారు. యడవల్లి, కట్టుబడివారిపాలెం గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. లైన్ మరమ్మతుల కారణంగా గృహ, వ్యవసాయ, వాణిజ్య, పరిశ్రమలకు విద్యుత్ సరఫరాకు అంత రాయం ఏర్పడనుందని వినియోగదారులు సహక రించాలని కోరారు.

నేడు ఉన్నవ, మద్దిపాలెం గ్రామాల్లో..

యడ్లపాడు: విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో మండలంలోని రెండు గ్రామాల్లో విద్యుత్ సరఫ రాను నిలిపివేస్తున్నట్లు చిలకలూరిపేట విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆర్.అశోక్ కుమార్ తెలిపారు. ఉన్నవ, మద్దిపాలెం గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ అసౌక ర్యాన్ని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

వరిగడ్డి వాములు దగ్ధం

గురజాల రూరల్: వరిగడ్డి వాములు దగ్ధమైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు.. మండల పరి ధిలోని చర్లగుడిపాడులో గ్రామానికి చెందిన వరికల్లు పూర్ణయ్యకు చెందిన ఐదు ఎకరాలకు చెందిన 280 వరి కట్టలు, సంగుల చిన చెన్నయ్యకు చెందిన 15 ఎకరా లకు చెందిన 700 వరికట్టలు ఆదివారం కాలిపో యాయి. రూ.లక్షకు పైగా ఆస్తినష్టం జరిగిందని బాధి తులు తెలిపారు. అగ్నిమాపక కేంద్రానికి సంమాచారం ఇవ్వడంతో సిబ్బంది వచ్చారు. అప్ప టికే పూర్తిగా కాలిపోయింది.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



సత్తెనపల్లి: పర్యావరణ పరిరక్షణలో భాగంగా జ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి మండలం లోని మూడు గ్రామాల్లో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. వర్షాకాలం ప్రారంభం అవు తున్న తరుణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేప ట్టడం ద్వారా అవి త్వరితగతిన ఎదిగే అవకాశం ఉంటుందని, దానిలో భాగంగా అబ్బూరు, ఫణిదం , నందిగం గ్రామాల్లో సచివాలయాలు, ముఖ్య ప్రాంతాల్లో మొక్కలను నాటారు. అబ్బూరు గ్రామంలో ఓలేటి కుమారి, మద్ది శ్రీనివాసరావు, పులనాల బ్రహ్మయ్య, రుద్రపోగు కృష్ణ, చింతపల్లి గురవయ్య, ఫణిదంలో ఓలేటి గురవయ్య, బక్క జోజీ, నందిగంలో తెలుగు బాప్టిస్టు చర్చి సంఘ కాపరి బక్క సుబ్బారావు పాల్గొన్నారు.

మంగాపురం సీపీఐ కార్యదర్శిగా గంగాధర్

పిడుగురాళ్ల: మండలంలోని అగ్రహారం గ్రామ పం చాయతీ పరిధిలోని మంగాపురం క్యాంపు సీపీఐ కార్యదర్శిగా రామిరెడ్డి గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. ఆదివారం మంగాపురం క్యాంపులో భారత కమ్యూనిస్టు పార్టీ సమావేశం నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సహా య కార్యదర్శి షేక్ హుస్సేన్ హాజరయ్యారు.

సంప్రదాయ కళల్లో ఉచిత శిక్షణ అభినందనీయం

నగరంపాలెం: సంప్రదాయ కళల్లో నెల రోజులు ఉచిత శిక్షణ అందించడం అభినందనీయమని ప్రముఖ నాట్యా చారులు కాజా సుబ్రహ్మణ్యం అన్నారు. సంపత్‌నగర్ శ్రీరామనామక్షేత్రంలో నిర్వహించిన సమ్మర్ క్యాంపు ముగిం పు సభ ఆది వారం సాయంత్రం నిర్వ హించారు. స ద్గురు కళానిలయం నిర్వ హణలో జరగ్గా, నంది అవార్డు గ్రహీత బసవరాజు జయశంకర్ సభాధ్యక్షత వహించారు. ఆలయ ప్రధానార్చకులు శ్రీమాన్ రాఘవాచారి వేదస్వస్తి ప్రార్థనతో ప్రారంభించారు.

క్లుప్తంగా

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేత



చిలకలూరిపేటటౌన్: మండలంలోని మం డలం బొప్పూడి గ్రామం జెడ్పీ హైస్కూల్ హెచ్ ఎం బొప్పూడి వెంకటేశ్వర్లు శనివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో ఈ ఏడాది మార్చిలో ప్రకటించిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 500 మార్కులు పైగా సాధించిన 14 మంది విద్యార్థులకు రూ.25వేల నగదు బహు మతులు, జ్ఞాపికల్ని అందించారు. హెచ్‌ఎం వెంకటేశ్వర్లును పాఠశాల స్థలదాతలు యోగేశ్వ రరావు, మణి ప్రసాద్, మస్తానయ్య, మాజీ సర్పంచి హరిబాబు, సోంబాబు, కోటే శ్వరరావు, యడ్లపాడు ఏఎస్ఐ రవిచంద్ర బాబు, ఎస్‌ఎంసి చైర్మన్ క్రాంతికుమార్‌లు అభి నందించారు.

చిమ్మినేనికి ఘనసన్మానం



నాదెండ్ల: కుటుంబ పెద్ద నడవడికతో కుటుంబ సభ్యుల ఎదుగుదలకు కారణమవుతుందని ఈఓపీఆర్డీ నిర్మలలక్ష్మీకుమారి చెప్పారు. గణప వరం సచివాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ చిమ్మినేని రవీంద్రబాబు ఉద్యోగ విరమణ గావించిన సందర్భంగా గ్రామంలోని మండలనేని లక్ష్మయ్య కల్యాణ మండపంలో రవీంద్రబాబు దంపతులను సచివాలయ సిబ్బంది శాలువాలు, పూలమాలలతో సత్క రించి మెమొంటో అందించారు. సభకు పం చాయతీ కార్యదర్శి మారుతీబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ, రవీంద్రబాబు 38 ఏళ్ళ ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వ ర్తించారన్నారు. ఆయన స్వగ్రామం రొంపిచర్ల మండల గోగులపాడుతో పనిచేస్తూ పలు గ్రామాల్లో బాధ్యతలు నిర్వర్తించారన్నారు. కార్యక్రమంలో నాదెండ్ల పంచాయతీ కార్యదర్శి మక్కెన సుబ్బారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వీరాంజనేయులుకు డాక్టరేట్



రొంపిచర్ల: మండల కేం ద్రమైన రొంపిచర్లకు చెం దిన అధ్యాపకుడు గోపు వీరాంజనేయులు కర్నాటక రాష్ట్రంలోని బెల్గావి విశ్వే శ్వరాయ టెక్నాలజికల్ యూనివర్సిటీ నుంచి డాక్ట రేట్ సాధించారు. మైక్రో గ్రిడ్ నియంత్రణ వ్యూహాల పనితీరు మూల్యాంకనం అనే అం శంపై వీరాంజనేయులు సమర్పించిన పరిశో ధన పత్రానికి డాక్టరేట్ లభించింది. వీరాం జనేయులు ప్రస్తుతం గుంటూరు ఆర్‌వీఆర్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నాడు. డాక్టరేట్ పొం దిన వీరాంజనేయులును రొంపిచర్లకు చెందిన పలువురు గ్రామ పెద్దలు, తదితరులు అభినం దించారు.

పారదర్శకంగా రేషన్ పంపిణీ జరగాలి

ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



నూజెండ్ల: ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎటువంటి అవినీతికి తావివ్వకుండా రేషన్ దుకాణాలను నిర్వహించాలని ఎమ్మెల్యే, చీఫ్ విప్ జి.వి.ఆం జనేయులు అన్నారు. మండలంలోని పుచ్చ నూతల పంచాయతీ రవ్వవరం గ్రామంలో ఆదివారం జరిగిన నూతన రేషన్ దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. అదేవిధంగా పలు గ్రామాల్లో అధికారులు రేషన్ దుకాణాలు ప్రారంభించి, పంపిణీని పర్యవేక్షించారు.

వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటివద్దకే సరుకులు

రెంటచింతల: మండలంలోని వృద్ధులకు, దివ్యాంగులకు వారి ఇంటి వద్దకే నిత్యావస రాలు అందజేయనున్నట్లు తహసీల్దార్ డి.మేరీ కనకం అన్నారు. ఆదివారం మండల పరి ధిలోని రేషన్ షాపుల వద్ద లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేశారు.

ఉచిత హోమియో వైద్యశిబిరం



వైద్యశిబిరంలో సేవలు అందిస్తున్న డాక్టర్ కుప్పాలసాయి

చిలకలూరిపేటటౌన్: పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం జ్ఞాన మందిరం ప్రాంగణంలో ఆదివారం ఉచిత హోమియో వైద్యశి బిరాన్ని ఏర్పాటు చేశారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం , శ్రీ వాసవి సేవా సంఘ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో హోమియో వైద్యులు కుప్పాల సాయిజగదీశ్వరి పాల్గొన్నారు. ఉదయం 9:30 నుం చి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించారు. ముందుగా వైద్యశిబిరానికి హాజరైన రోగులకు వివిధ రకాల జబ్బుల లక్షణాలు, హోమియో వైద్యంతో వాటి శాశ్వత నివారణ చేసుకునే అంశా లపై అవగాహన కల్పించారు. అనంతరం 100 మందికి పైగా రోగులను పరీక్షించి మందులను అం దజేశారు. ఈ సందర్భంగా వైద్య సేవలందించిన డాక్టర్ కుప్పాల సాయి జగదీశ్వరిని ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, వాసవీ సేవా సంఘ అధ్యక్షుడు కొత్త కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రాచమల్లు సూర్యరావు, కోశా ధికారి భవనాశి కోటేశ్వరరావు, చేవూరి కృష్ణమూర్తి, ఆలపాటి కాలేషా, కొత్తూరి కృష్ణకుమార్, కుప్పాల గౌరీశంకర్, బాలనాగు సాంబశివరావు, కొప్పుల వూరు రాధాకృష్ణ, మేళ్లచెరువు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంకమ్మ తల్లి కొలుపులు



శ్రీ అంకమ్మ తల్లి కు పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

రొంపిచర్ల: మండలంలోని వి.రెడ్డిపాలెం గ్రామంలో దుద్దుకుంట కుటుంబీకులు గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ అంకమ్మ తల్లి కొలు పుల్లో మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి, కాసు మహేష్‌రెడ్డిలు ఆదివారం పాల్గొన్నారు. శ్రీ అంకమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే లకు గ్రామస్తులు ఎదురేగి స్వాగతం పలికారు. కొలుపులు సందర్భంగా దుద్దుకుంట కుటుంబీ కులు వేలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. మాజీ ఎమ్మెల్యేల వెంట మండల కన్వీ నర్ కురుగుంట శ్రీనివాసరెడ్డి, జిల్లా రైతు విభాగ అధ్యక్షుడు అన్నెం పున్నారెడ్డి, రొంపిచర్ల ఏఎంసీ మాజీ చైర్మన్ పచ్చవ రవీంద్రబాబు, మద్దూరి భాస్కర్‌రెడ్డి, బీరం భాస్కర్‌రెడ్డి, చాకలి కుంట తండా సర్పంచ్ బికారీ నాయక్, దాసరిప ల్లి సాంబిరెడ్డి, కాశినేడి మస్తానయ్య, తెలగనేని వెంకటేశ్వర్లు, రాజనాల నాగిరెడ్డి, పాలూరి పేరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న డాక్టర్ సాయికృష్ణ పక్కన ఎస్ఐ పవన్‌కుమార్ తదితరులు

సత్తెనపల్లి: యువత పట్ల తల్లిదండ్రులు అప్రమత్తం గా ఉండాలని పట్టణ ఎస్ఐ పవన్‌కుమార్ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి, లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తె నపల్లి సౌజన్యంతో పట్టణ నరసరావుపేటరోడ్‌లోని సాయికృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆవరణలో పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆటో డ్రైవర్లకు అవగాహనా సదస్సు, ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ సదస్సులో ఎస్ఐ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పొగాకు యువత జీవితాలను, ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేస్తుం దని, దీనిని నియంత్రించాల్సిన అవసరం ఉం దన్నారు. డాక్టర్ సాయికృష్ణ మాట్లాడుతూ పొగాకు వాడకం వల్ల అనేక దుష్పరిణామాలు సంభవిస్తా యన్నారు. పొగాకు ఉత్పత్తుల వల్ల సీఓపీడీ దీర్ఘకాలిక, ఊపిరితిత్తుల వ్యాధులు, లంగ్ క్యాన్సర్, గుండె సం బంధిత వ్యాధులు, నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా యువత సిగరెట్, పొగాకు వంటి అలవాట్లకు బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఉచిత వైద్య శిబిరంలో సుమారు 100 మందికి పైగా బీపీ, షుగర్, ఈసీజీ, ఊపిరితిత్తుల సామర్థ్యం పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందిం చారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మాతం గి సాంబశివరావు, బెల్లంకొండ నాగసాయిప్రసాద్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కిషోర్, కంభాల వెంకటేశ్వర రావు, సభ్యులు పాల్గొన్నారు.

రెడ్డి హాస్టల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నెహ్రూనగర్: ఎస్‌వీఎస్‌ఆర్ రెడ్డి హాస్టల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం నగరం పాలెంలోని రెడ్డి హాస్టల్ నిర్వహించారు. హాస్టల్ అధ్యక్షులు చల్లా అంజిరెడ్డి, అన్నపురెడ్డి పవన్‌కు మార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్ర మానికి 1977 నుంచి 2024 వరకు చదువుకున్న వారంతా హాజరయ్యారు. హాస్టల్ భవనం నిర్మించి 50 సంవత్సరాలై శిథిలావస్థకు చేరుకోవడంతో హాస్టల్ పునఃనిర్మాణానికి రూ.50 లక్షలు విరాళం ప్రకటించారు. కార్యక్రమంలో సెక్రటరీ కంది సంజీ వరెడ్డి, ఉపాధ్యక్షులు పడాల సుబ్బారెడ్డి, సూరసాని వెంకటరెడ్డి, జాయింట్ సెక్రటరీ భవనం వెం కటరెడ్డి, కోశాధికారి వనుకూరి సాంబిరెడ్డి, రెడ్డి జన సేవా సమితి అధ్యక్షులు వీసీఆర్ రెడ్డి, ఉపాధ్యక్షులు లేళ్ల పెద్ద అప్పిరెడ్డి, శ్యామల కోటిరెడ్డి, ట్రెజరర్ జం గా సీతారామిరెడ్డి, సోమసాని బ్రహ్మానందరెడ్డి, వనుకూరి సాంబిరెడ్డి, ఎం భాస్కర్‌రెడ్డి, జీ వెంట రెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్తలపై దాడులకు పాల్పడితే ఉపేక్షించం

మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



వైద్యశాలలో షేక్ సైదావలిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాసు, డాక్టర్ అశోక్‌కుమార్

పిడుగురాళ్ల: వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై దాడు లకు పాల్పడితే ఉపేక్షించమని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హెచ్చరించారు. సోషల్ మీడి యాలో యాక్టివ్ పనిచేస్తున్న గుత్తికొండ గ్రామానికి చెందిన షేక్ సైదావలిపై టీడీపీ మూకలు ఆది వారం దాడి చేశారు. పట్టణంలోని పల్నాడు హాస్పి టల్‌లో చికిత్స పొందుతున్న బాధితుడిని పరామ ర్శించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులపై, నాయకులు, కార్యకర్తలపై దాడులు చేసి వారిని ఇబ్బందులకు గురి చేయడం కూటమి ప్రభుత్వానికి ఆనవా యితీగా మారిందని చెప్పారు. ప్రజలు అధికారం ఇచ్చింది అభివృద్ధి చేయమని కానీ ప్రజలను కొట్టమని కాదని అది గుర్తుంచుకొని పట్టణాలు, గ్రామాల అభివృద్ధిపై పోటీ పడాలని హితవు పలి కారు. వైఎస్సార్ సీపీ హయాంలో మేము చేసిన అభివృద్ధి ప్రజలకు ఉపయోగపడిందని, అలాగే చేతనైతే మా లాగా అభివృద్ధిలో పోటీపడాలని సూచించారు. ఇటువంటి దాడులు పాల్పడిన వారిని ఉపేక్షించేది ఉండదని, తగిన మూల్యం వారికి అందించే తీరుతామని ఈసందర్భంగా కాసు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్, పట్టణ కన్వీనర్ మాదాల కిరణ్‌కుమార్, చింతా సుబ్బారెడ్డి, వైఎ స్సార్ సీపీ నాయకులు రామాంజనేయులు, మస్తా న్‌వలి, అబ్దుల్ ఖాదర్, వాల్ నాయక్, వేగునాయక్, నలబోరు వెంకట్రావు, తోట వెంక టేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సాంబశివరావు పాల్గొన్నారు.